## కార్యక్రమ వివరాలు

| | |
|---|---|
| గం.5.15 ని.కు | గోపూజ |
| గం.5.30 ని.కు | సంక్షేపరామాయణం, సుందరకాండ సప్త సర్గపారాయణ, శ్రీసూక్తపారాయణ |
| గం.6.30 ని.కు. | సుందరకాండ సంపూర్ణ పారాయణ ప్రారంభం. |
| గం.7.30 ని.కు | చతుర్వేద పారాయణ (ఋగ్వేద, తైత్తిరీయ, కాణ్వ, మైత్రాయణీ శాఖల యజుర్వేద, సామవేద, అధర్వణ వేదాలు) |
| గం.8.30 ని.కు | సహస్రనామార్చన, కుంకుమార్చన. |
| గం.9.00 ని.కు | సుందరకాండ సప్త సర్గ హవనము, సుదర్శన హోమము |
| గం.10.00 | సీతారామ కల్యాణం, |
| గం.11.00ని.కు | శ్రీరామాయణ పారాయణ |
| గం.11.30ని.కు | పూర్ణాహుతి, మంగళాశాసనం, తీర్థ ప్రసాద వినియోగం |

## విశేష సేవలు

సుందరకాండ 68 సర్గల పూర్తి పారాయణలో, ఒకొక్క సర్గ పూర్తి కాగానే కొబ్బరికాయ, అరటిపండు, దానిమ్మపండు, వడ, అప్పం, పానకం, వడపప్పు, తేనె నివేదనగా జరుగుతాయి.

## కైంకర్య వివరాలు

- **68రోజులు** తమ గోత్ర నామాలతో పై పూజలన్నిటిలో అన్వయించుకోడానికి రూ. 15,000/-
- **7 రోజులు** తమ గోత్రనామాలతో పై పూజలన్నిటిలో అన్వయించుకోడానికి రూ. 6,000/-
- **1 రోజు** పారాయణలో అన్వయించుకోడానికి రూ. 2,400/-
- **68 రోజులు** పూజలో అన్వయించుకొనేవారికి శ్రీరామనామ కవచంతో కూడిన అద్భుత ఆంజనేయ ప్రతిమ, అపరాజితా యంత్రం అందిస్తారు.
- **7 రోజులు** పూజలో అన్వయించుకొనేవారికి అపరాజితా యంత్రం అనుగ్రహిస్తారు.
- **1 రోజు** పూజలో అన్వయించుకొనేవారికి హనుమల్లక్ష్మణ సమేత సీతారామ ప్రతిమ అందజేస్తారు.

గమనిక :- పూజలో పాల్గొనేవారు తప్పక రసీదును తీసుకొని రాగలరు.

"శాంతి సుందరం" Andhra Bank A/c No. 209710100009026
IFSC Code: ANDB0002097, JIVA Campus, Muchintal Branch

వివరాలకు : దివ్యసాకేతం, శ్రీరామనగరం, ముచ్చింతల్, శంషాబాద్
ఫోన్ : 95535 49971/72. సీతానగరం: 08645 - 272929

జైశ్రీమన్నారాయణ!



పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి మంగళాశాసనములతో...!

శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామివారి పత్యక్ష పర్యవేక్షణలో...!

# మహా శాంతిసుందరమ్

2.5.2016 నుండి 8.7.2016 వరకు



దివ్యసాకేతం, శ్రీరామనగరం, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా.

Email: jiva@chinnajeeyar.org Visit Us: www.chinnajeeyar.org

జై శ్రీమన్నారాయణ!

**ఆపదామపహర్తారం దాతారం సర్వ సంపదామ్ ।**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥**

ప్రియ భగవద్బంధువులారా!

తమకు కలిగిన ఆనందానుభవాన్ని అందరకూ పంచేవారే మహర్షులు. కొన్ని వేల సంవత్సరాల వారి తపస్సునూ, పరిశ్రమనూ మన జాతి శ్రేయస్సుకోసం ధారపోశారు వారు. పురాణరత్నమైన శ్రీవిష్ణుపురాణాన్ని అనుగ్రహించిన శ్రీపరాశర మహర్షులవారు, వారి కుమారుడు పారాశర్యుడైన శ్రీ వేదవ్యాసభగవానుడు మొదలైన అనేకమంది మహర్షులు, తమ పురాణేతిహాసాలు, సంహితల ద్వారా మన కర్మబంధాలను తొలగించుకొనే మార్గలను ఎన్నో ఉపదేశించినారు.

గ్రహబాధా నివారణకు, విజయప్రాప్తికి శ్రీమత్సుందరకాండ పారాయణాన్ని మించినది లేదని పురాణాలవల్లా, అగస్త్య ఉమా సంహితలవల్లా తెలుస్తోంది. లోక కల్యాణార్థం అందరూ సకల సంపదలతో ఆనందంగా జీవనం సాగించాలని మన ఆచార్యులు శ్రీశ్రీశ్రీ చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామివారు ఒక సంవత్సరంపాటు శ్రీమత్సుందరకాండ సప్త సర్గ పారాయణం చేయడం మనకందరకూ తెలుసు. సప్త సర్గ పారాయణం అంటే, శ్రీమత్సుందరకాండను అరవై ఎనిమిది రోజులపాటు రోజుకు ఏడు సర్గలు పారాయణ చేయాలి. అలా చేస్తే, 68 రోజలలో ఏడు మారులు సుందరకాండ పారాయణం జరిగినట్లువుతుంది.

ఇలాంటి 68 రోజుల సప్త సర్గ పారాయణలు ఏడు పర్యాయాలు అంటే 476 రోజులపాటు పారాయణం చేస్తే దాన్ని మహాసప్త సర్గ పారాయణం అంటారు. ఇది విశేష ఫలప్రదం, మనందరికోసం ఈ పారాయణాన్ని అనుగ్రహిస్తున్నారు మన స్వామివారు.

శ్రీమత్సుందర కాండస్య సప్త సర్గ్యభి పాఠతః
మహా రాజ్యాధిసంపత్తిః లభ్యతే దుర్లభాపివా!
ఆయుష్కామో లభేదాయుః ధనకామో ధనాన్యపి
శ్రీకామశ్శియమాప్నోతి క్షితికామస్తథా క్షితిమ్
విద్యాకామస్తథావిద్యామ్ స్త్రీ కామస్తు తథా స్త్రియం
ఆరోగ్య కామస్త్వారోగ్యం సప్తసర్గ్యభిపాఠనాత్ (పారాశర్య ఉపపురాణం)

రాజ్యలక్ష్మీప్రాప్తి (రాజకీయాధికారం), మంచి ఆయుష్యము, ధనం, వివాహం, భూవివాదాలలో విజయం, విద్యాప్రాప్తి, దీర్ఘరోగ నివారణ, ఇలా ఒకటేమిటి, ఎన్నింటినో సాధించడానికి కావలసిన శక్తీ, మనోధైర్యం, శ్రీమత్సుందరకాండ మహాసప్తసర్గ పారాయణ వల్ల లభిస్తాయట! అయితే ఇలా ఇంత సుదీర్ఘకాలం, 476 రోజులపాటు, మహాసప్తసర్గ పారాయణం చేయడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. మనందరికోసం, మన భాగ్యవశంచేత, మన ఆచార్యులు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామివారు దివ్యసాకేతంలో ఈ పారాయణని నిర్వహింపచేస్తున్నారు.

**శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో, శ్రీశ్రీశ్రీ అహోబిలజీయర్ స్వామివారు ఈ పారాయణను మన దివ్యసాకేతంలో నిర్వహిస్తున్నారు. తేది.01.05.2016 తో ఈ మహాసప్తసర్గపారాయణలోని ఆరవ సప్త సర్గి పూర్తవుతుంది. తేది.02.05.2016 నుండి ఏడవ సప్తసర్గి ప్రారంభం అయి తేది.08.07.2016 తో పూర్తవుతుంది.**

ఈ సప్త సర్గ పారాయణలో అనుషంగికంగా ప్రతిరోజూ గోపూజ, సంక్షేపరామాయణ పారాయణ, ఆ రోజు పారాయణగా సుందరకాండలోని 7 సర్గల పారాయణ, శ్రీరామాయణంలోని 7 సర్గల పారాయణ, నాలుగు వేదాల పారాయణము, ఆ రోజు జరిగిన సుందరకాండ పారాయణలోని శ్లోకాలతో బాటు శ్రీరామ మంత్రంతో హెూమము, ప్రతిరోజూ ఒక పూర్తి సుందరకాండ పారాయణ, జరుగుతాయి.

ఈ 68 రోజులలోనూ, వేదపారాయణలో నాలుగు వేదాలూ సంపూర్ణంగా మూడు పర్యాయాలు పారాయణ ఓ మహావిశేషం! నాలాయిర దివ్యప్రబంధ సేవాకాలం కూడా మూడు పర్యాయాలు పూర్తిగా జరుగుతుంది. వీటితోబాటు భగవద్గీత, శ్రీవిష్ణుపురాణాదుల పారాయణం కూడా జరుగుతుంది. ఈ పారాయణలన్నింటితోపాటు ప్రతీరోజూ శ్రీవిష్ణు సహస్రనామాలతో అర్చన, లక్ష్మీదేవికి కుంకుమార్చన, శ్రీసూక్తపారాయణ, గోపూజ, శ్రీసీతారాముల శాంతికల్యాణం వంటివి ఎన్నో జరుగుతూంటాయి.

ప్రతిరోజూ సాయంత్రంపూట సహస్రదీపాలంకరణ, ఊంజల్ సేవ, సంగీత గీత వాద్య నృత్య వినోదార్చన, జరుగుతూంటాయి. కొన్న లక్షల రూపాయలు వెచ్చించినా దొరకని అద్భుత శాంతి ప్రక్రియ ఈ "మహాశాంతిసుందరం" మనందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలనీ, నూతన సంవత్సరం సకల సంపదలతో భోగభాగ్యప్రదాయకం కావాలనీ, జరిగే ఈ పారాయణలో మీరందరూ భాగస్వాములు కావాలనీ ఆహ్వానిస్తున్నాం!